# ఫిర్యాదుల పరిష్కారంలో.. వేగం-నాణ్యత..!

**ఫీడ్‌బ్యాక్‌లో సంతృప్తి పొందేలా చర్యలు తీసుకోవాలి**

**కర్నూలు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**
ప్రజల ఫిర్యాదులను నాణ్యతతో పాటు వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్జీదారులకు అందజేసే ఎండార్స్‌మెంట్లు స్పష్టంగా ఉండాలని పేర్కొన్నారు. రీఓపెన్ అయిన అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అధికారుల లాగిన్‌లోకి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ఎటువంటి అర్జీ కూడా పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారు. 1100 కాల్ సెంటర్ ద్వారా సిటిజన్ ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్న నేపథ్యంలో, ప్రజలు సంతృప్తి చెందే విధంగా పరిష్కారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీఆర్ఓ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# క్రికెట్ బెట్టింగ్.. ముఠా అరెస్టు..!

- రూ.22 లక్షలు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం.. పరారీలో ఇద్దరు
- బెట్టింగ్ యాప్‌ల ఉచ్చులో పడి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు..: డీఎస్పీ భార్గవి

**ఎమ్మిగనూరు క్రైం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**
ఎమ్మిగనూరులో సాగుతున్న భారీ ఐపీఎల్ బెట్టింగ్ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. స్పెషల్ బ్రాంచ్ పోలీసులు అందించిన పక్కా సమాచారంతో ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి పర్యవేక్షణలో పట్టణ సీఐ, సిబ్బంది పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో రహస్యంగా సాగుతున్న అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలపై మెరుపు దాడులు నిర్వహించారు... ఈ దాడుల్లో ఆరుగురు సభ్యుల ముఠాను గుర్తించగా, అందులో ఎమ్మిగనూరు కు చెందిన మహమ్మద్ ఖాజా వలి, షరీఫ్, రంగాచారి, పెద్దతుంబలంకు చెందిన పవన్ కుమార్ అనే నలుగురిని పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులు ఆదోని చెందిన శివమూర్తి, శిరుగుప్పకు చెందిన పీరా కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. నిందితుల నుంచి రూ.22 లక్షల నగదుతో పాటు 4 ఖరీదైన మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా సభ్యులు "డెక్కన్ 247 పేరుతో ప్రత్యేకంగా ఒక మొబైల్ యాప్‌ను క్రియేట్ చేసి, దాని ద్వారా అక్రమంగా ఐపీఎల్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. బెట్టింగ్ కోసం సంప్రదించే వారికి ఈ ముఠా సభ్యులు ప్రత్యేక లాగిన్ ఐడీలను కేటాయించి, యాప్ ద్వారా పందేలు కాసేలా పక్కాగా వ్యవస్థను ఏర్పాటు చేయడం గమనార్హం. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో బెట్టింగ్ యాప్‌ల ఉచ్చులో పడి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని డీఎస్పీ భార్గవి సూచించారు. ఒక్కసారి పోలీసు కేసు నమోదైతే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలకు, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌కు తీవ్ర ఆటంకాలు ఏర్పడతాయని, నేర చరిత్ర వల్ల జీవితం నాశనమవుతుందని ఆమె హెచ్చరించారు. పిల్లలు లేదా స్నేహితులు మొబైల్ ఫోన్లలో ఎక్కువగా గడుపుతూ, అప్పులు చేస్తున్నట్లు గమనిస్తే వెంటనే వారిని మందలించాలని కోరారు. ఎక్కడైనా అక్రమ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే 112 డయల్ నంబర్‌కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని డీఎస్పీ తెలిపారు.



# స్వీయ గణన.. వేగవంతం చేయాలి

**: జనగణన, జలధార, ఉపాధి-హౌసింగ్ పై కలెక్టర్ సమీక్ష**



**కర్నూలు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**
జనగణన ప్రక్రియలో భాగంగా ఆయా శాఖల పరిధిలో ఉన్న లబ్ధిదారులతో స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్)ను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి సెన్సస్, జలధార-జలహారతి, ఉపాధి హామీ పథకం, హౌసింగ్, పీజీఆర్ఎస్ అంశాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెన్సస్‌కు సంబంధించి అన్ని శాఖల అధికారులు తమ పరిధిలోని సిబ్బందితో కలిసి స్వీయ గణన ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలు, స్వయం సహాయక సంఘాల మహిళలు, అంగన్‌వాడీ లబ్ధిదారులు తదితరులతో కూడా ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి సచివాలయం నుండి రోజుకు కనీసం 20 మందితో సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేయించాలని పేర్కొన్నారు. అలాగే ఏప్రిల్ 21న సచివాలయ సిబ్బంది, ఏప్రిల్ 22న విద్యాసంస్థల సిబ్బంది, ఏప్రిల్ 23న అంగన్‌వాడీ, ఆశా, ఏఎన్ఎంలు, ఏప్రిల్ 27న వ్యాపార సంస్థలు, కార్మికులు, బ్యాంకింగ్ రంగంతో స్వీయ గణన పూర్తి చేయాలని సూచించారు. ఏప్రిల్ 26న 5కే రన్ నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. జలధార-జలహారతి కింద మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలని, గుర్తించిన పనులను యాప్‌లో నమోదు చేసి మంజూరు కోసం పంపించాలని ఎంపీడీఓలకు సూచించారు. గతంలో చేపట్టిన నీటి సంరక్షణ పనులపై సమగ్ర వివరాలు అందించాలని ఆదేశించారు. ఉపాధి హామీ కింద కూలీలకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులు కల్పించాలని, వెనుకబడిన మండలాలు వెంటనే పురోగతి సాధించాలని స్పష్టం చేశారు. హౌసింగ్ విభాగంలో గృహ నిర్మాణ పనులను వేగవంతం చేసి లక్ష్యాలను సాధించాలని, సంబంధిత డేటా అప్డేటింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా కోసిగి, పెద్ద కడబూరు, కర్నూలు మండలాల్లో పెండింగ్‌లో ఉన్న డేటాను రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్ కింద అందిన ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించి ప్రజల సంతృప్తి స్థాయిని పెంచాలని తెలిపారు. సమావేశంలో ఇంచార్జి డీఆర్వో, హౌసింగ్ పీడీ చిరంజీవి, డ్వామా పీడీ నరసింహా రెడ్డి, జిల్లా ఉపాధి కల్పనాధికారి, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి దీప్తి తదితరులు పాల్గొన్నారు.



## బనగానపల్లెలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**బనగానపల్లె, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:**
పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో రోడ్లుభవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం బనగానపల్లెలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి హాజరై రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే శక్తి ప్రసాదించాలని ఆకాంక్షించారు. రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వంలో తిరిగి అభివృద్ధి దిశగా నడిపిస్తున్న నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలను సమపాళ్లలో అందించేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. పేదల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న నాయకుడిగా చంద్రబాబును అభివర్ణించిన మంత్రి, "సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు" అనే ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. నవ్యాంధ్ర అభివృద్ధి కోసం ఆయన సేవలను వినియోగించుకుంటామని తెలిపారు. టెక్నాలజీ మార్పులను ముందుగానే అంచనా వేసే విజనరీ నాయకుడు చంద్రబాబు అని మంత్రి ప్రశంసించారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులు పంపిణీ



**చాగలమర్రి: ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**
చాగలమరి మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ 16 మంది లబ్ధిదారులకు రూ 7,91, 825 పంపిణీ చేశారు. సందర్భంగా ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడి అనాఆరోగ్యంతో బాధపడుతున్న లబ్ధిదారులను ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద ఆదుకోవడము జరిగిందని ఆమె తెలిపారు. అనంతరం సీనియర్ టిడిపి నాయకుడు ఆర్కే రామ మృతి చెందిన విషయం తెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎమ్మెస్ ఆన్సర్ భాష, మండల కన్వీనర్ నరసింహారెడ్డి, తాహెర్ హుస్సేన్, తాసిల్దార్, ఫణింద్రుడు, డిప్యూటీ తాసిల్దార్ విజయకుమార్, డిప్యూటీ ఎంపీడీవో తారకేశ్వరి టిడిపి నాయకులు సల్ల నాగరాజు, నూర్ భాషా నరసింహారెడ్డి, రఫీ మోలాలి, హనీపు, జెట్టినాగరాజు సోదరులు హుస్సేన్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, శేఖర్ రెడ్డి,గోపాల్, జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**పేదల పెన్నిధి సీఎం చంద్రబాబు : ఎమ్మెల్యే కోట్ల**



**డోన్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 76వ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమం కోసం అనేక వినుత్న పథకాలను ప్రవేశపెట్టి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి కృషి చేస్తున్న వ్యక్తి చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు అదేవిధంగా రాష్ట్ర ప్రజల కోసం దూరదృష్టనీ చూస్తూ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతున్న వ్యక్తి చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు ఆయన రాష్ట్రానికి లెజెండ్ అని కొనియాడారు ప్రజల కోసం ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వారికి అవసరమైన సహాయం అందించేందుకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సలీంద్ర శ్రీనివాస్ యాదవ్ సింగిల్ విండో ప్రెసిడెంట్ చనుగొండ్ల శ్రీరాములు మాజీ ఎంపీపీ శేషు పని గౌడ్ న్యాయవాది ఆంజనేయ గౌడ్ పట్టణ అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్ కోట్రికే హరికిషన్ గుండాల జయరాముడు లారీ భాష మల్లంపల్లి జయన్న యాదవ్ బోన్ చెరువుపల్లి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆర్జీలను నిర్ధేశిత గడువులోపు పరిష్కరించాలి

**- నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ**

**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**
ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమానికి వచ్చే ఆర్జీలను నిర్ధేశిత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు సంబంధించి 16 ఫిర్యాదులు రాగ వాటి పరిష్కారానికి చట్టపరిధిలో చర్యలు తీసుకుంటామని అదనపు కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, ప్రజారోగ్య అధికారి డా.ఎం రఘు, ఎంఈ మనోహర్‌రెడ్డి, ఆర్వో స్వర్ణలత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, టీడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



## రీఓపన్ దరఖాస్తులపై.. ప్రత్యేక దృష్టి పెట్టండి

**నంద్యాల, ఏప్రిల్ 20,ప్రభాతవార్తప్రతినిధి:**
ముఖ్యమంత్రి కార్యాలయంనుండి రీ ఓపన్ అయిన దరఖాస్తులను ప్రత్యేక శ్రరద్దతో త్వరితగతిన పరిష్కరించాలని జల్లా కలెక్టరు రాజకుమారి అదికారులనుఅ దేశించారు. సోమవారము కలెక్టరేట్లుఓని పిజిఅర్‌యస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిస్కర వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఅర్‌ఓ రాంనాయక్, నోడల్ అదికాకరి ఉమామహేశ్వరి తదితర జిల్లా స్థాయి అదికారులు పాల్గొన్నారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించి రీ ఓపన్ చేసిన దరఖాస్తులపై అదికారులు ప్రత్యేక దృష్టి సారించి వేగవంతముగా పరిస్కరించాలన్నారు. ప్రజాసమస్యలపై సరైన ఎండార్స్‌మెంటు ఇవ్వక పోతే ప్రభుత్వం దానిని తీవ్రంగా పరిగనిస్తుందని హెచ్చరించారు. ప్రతి దరఖాస్తును బాద్యాతాయుతముగా పరిశీలించి సమగ్రంగా నివేదికలు సమర్పించాలని అదికారులకు సూచించారు. జిల్లాలో మొత్తం 5283 దరఖాస్తులు రీఓపన్ చేయబడగా వాటిలో 4919 దరఖాస్తులు పరిస్కరించబడ్డాయని ఇంగా 364 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని తెలిపారు. పెండింగులో ఉన్న దరఖాస్తుల విషయంలో సంబందిత అర్జిదారులతో సంప్రదించి తక్షణమే పరిస్కారం చూపాలని అదేశించారు. ముఖ్యమంత్రి కార్యాలయంల పరిదిలో 167 దరఖాస్తులు రీఓపన్ కాగా వాటిలో 161 పరిష్కరించబడ్డాయని ఇంకా 6 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని అలాగే ఉప ముఖ్యమంత్రి కార్యాలయం పరిదిలో 26దరఖాస్తులు రీ ఓపన్ కాగా 25 దరకాస్తులు పరిస్కరించబడి 1 దరఖాస్తు పెండింగులో ఉందరని తెలిపారు..




# చట్టపరంగా.. న్యాయం చేస్తాం

**: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 115 ఫిర్యాదులు**
**: వృద్ధుల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకున్న ఎస్పీ**

**కర్నూలు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**
జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో మొత్తం 115 ఫిర్యాదులు నమోదు అయ్యాయి. ఈ ఫిర్యాదులపై వెంటనే స్పందించి, చట్టపరంగా చర్యలు తీసుకుని పరిష్కారం చూపాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా నడవలేని వృద్ధుల వద్దకు స్వయంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం ప్రత్యేకంగా నిలిచింది. బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. వచ్చిన ఫిర్యాదుల్లో భూ వివాదాలు, మోసాలు, కుటుంబ వేధింపులు, రోడ్డు ప్రమాదాలు, ఉద్యోగ మోసాలు వంటి అంశాలు ప్రధానంగా ఉన్నాయి. కొన్ని కేసుల్లో పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని మోసం చేసినట్లు బాధితులు ఫిర్యాదు చేశారు. మరో కేసులో రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి చెందగా, సంబంధిత వాహనాన్ని గుర్తించి చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరాడు. ప్రజా ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, సిఐలు శివ శంకర్, రామకృష్ణ, రామయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.





## జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం




**గడివేముల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త;**
మండలంలోని బిలకలగూడూరు గ్రామంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం జొన్నలకు క్వింటాకు రూ.3699 మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఒక ఎకరాకు సుమారు 20 క్వింటాళ్ల దిగుబడి ఆధారంగా గరిష్టంగా ఐదు ఎకరాల వరకు రైతుల నుంచి సివిల్ సప్లై శాఖ, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తుందన్నారు. గడివేముల మంలంలో 15,908 ఎకరాల్లో జొన పంట సాగు చేయడం జరిగిందని, జొన్న పంట కొనుగోలులో హమాలలీఆఆల చార్జీలుగా క్వింటాకు రూ.24.06గా ప్రభుత్వం భరిస్తుందన్నారు. రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీఎం అశ్వర్థనాయక్, మార్క్‌ఫెడ్ ప్లాంట్ మేనేజర్ అనూష, ఏఓ జి.కె.పవన్‌కుమార్, ఎంపీడీఓ వాసుదేవగుప్తా, వ్యవసాయశాఖ సిబ్బంది,మార్క్‌ఫెడ్ సిబ్బంది, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల కన్వీనర్ పంట దిలీప్‌కుమార్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాసరెడ్డి, సొసైటీ చైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, జయప్రకాష్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీ కొట్టిన లారీ..!

**- ఐదు మందికి గాయాలు**
**- ఒకరి పరిస్థితి విషమం**

**హొలహర్వి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన హొలహర్వి సమీపంలో క్షేత్రగుడి దగ్గర సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... అనంతపురం జిల్లా దోసలడికి గ్రామస్తులు హొలహర్వి మండలంలోని కామినహాల్ గ్రామంలో పెళ్లికి వచ్చారు. పెళ్లి ముగించుకుని ఆటోలో తిరిగి తమ ఊరు దాసలడికి గ్రామానికి వెళ్తున్నారు. ఆటోకు ఎద్దులబండి ఎదురుగా వచ్చింది. ఆ ఎద్దులబండిని తప్పించే సమయంలో ఎదురుగా లారీ వచ్చి ఆటోను ఢీకొంది. దీంతో ఆటో బోల్తా పడడంతో ఆటోలో ఉన్న ఐదు మందికి గాయాలయ్యాయి. అందుఓ రాధమ్మకు తీవ్ర గాయాలు కాగా, పరిస్థితి విషమగా మారింది. ఆమెను బళ్లారి ఆసుపత్రికి తరలించారు.





# జిల్లాలో నీటి తొట్లె నిర్వహణపై ప్రత్యేక దృష్టి




**నంద్యాల, ఏప్రిల్ 20, ప్రభాతవార్తప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వీయగనన 2027 కార్యక్రమాన్ని జిల్లాలో సమర్ధవంతముగా అమలు చేయాలని జిల్లా కలెక్టరు రాజకుమారి సంబంధిత అదికారులను అదేశించారు. సోమవారముపిజేఅర్‌యస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిస్కార వేదిక అనంతరము స్వీయ గనన స్వర్ణాంధ్రా స్వచ్ఛ అంధ్రా జలదార జలమారతీ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే వాట్సాప్ సేవలు పిజిఅర్యస్ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశములో డిఅర్‌ఓ రాంనాయక్ నంద్యాల అర్డిఓ విశ్వనాదు, మరియు జిల్లా స్థాయి అదికారులు పాల్గొన్నారు.ఈ సందర్భముగూ కలెక్టరు మాట్లాడుతూ స్వీయ గననలో ప్రజలు స్వయంగా అన్‌లైన్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకునే విదానము అమలుల్లో ఉందని తెలిపారు. మొబైల్ నంబరు ద్వారా లాగిన్ అయిన జియో కోఅర్డినేట్స్ అదారముగా గృమాన్ని గుర్తించి అందులోని ప్రశ్నలకు సమగ్రంగా సమాదానాలు ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. ఈ ప్రక్రియను గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు విస్తృతంగా అమలఉ చేయాలని యంపిడిఓ లు మున్సుపల్ కమీషనర్లు ప్రజాప్రతినిదులు ప్రభుత్వ సిబ్బంది సమన్వయముతో పని చేయాలని సూచించారు. పరిశుభ్రత=నీటి తొట్టెలనిర్వహణపై అదేశాలు జిల్లాలో ఉన్న 467 నీటి తొట్టెలను ప్రతి రోజుశుబ్రపరచి ఉదయం సాయంత్రము వేళ్లలో నీటితో నింపాలని అదేశించారు. ప్రతి పంచాయతీలో కనీసము ఒక వాటర్ ట్రఫ్‌ఉండేలా నిర్వహణ అనంతరము పోటోఉ తీసి సంబందిత అదికారులకు పంపాలని సూచించారు. స్వర్ణాంధ్రా=స్వచ్ఛంధ్రా కార్యక్రమంలో బాగంగా పాఠశాలలు ,అసుపత్రులు పరిశుభ్రంగా ఉండాలని స్పష్టము చేశారు. ప్రతి కార్యాలయంలో మూడు రంగుల డస్ట్‌బిన్లు (బ్లూ,గ్రీన్, రెడ్) ఏర్పాటు చేయాలని చలివేంద్రం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## నంద్యాలలో హడల్‌ఎత్తిన బంగారు వ్యాపారస్తులు

**: సీజ్ చేసి భ్యూరో అఫ్ ఇండియన్‌స్టాండర్డ్ అదికారులు**





**నంద్యాల, ఏప్రిల్ 20, ప్రభాతవార్తప్రతినిధి :** రాయలసీమలో ప్రొద్దుటూరు తర్వాత బంగారు వ్యాపారమునకు ఫేమస్ నంద్యాల,అలాంటి ఫేమస్ వ్యాపారస్తులను భ్యూరో అఫ్ ఇండియన్ స్టాండర్డ్ అదికారులు హడల్ ఎత్తించారు. సోమవారము మధ్యహ్నము నంద్యాల పట్టణంలోని బంగారు బజారులో భ్యూరో అఫ్ ఇండియన్ స్టాండర్డ్ అదికారుల ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. స్థానిక కన్యకాపరమేశ్వరి అలయంసమీపములో హాల్ మార్కు లేని బంగారు అభరణాలు విక్రయాలు జరుగుతున్నాయని సమాచారము రావడముతో విజయవాడనుండి భ్యూరో అఫ్ ఇండియన్ స్టాండర్డ్ అదికారులు తనఖీలు చేపట్టారు అందులో భాగంగా మహానంది జువెలరీ దుఖాణంలో సోదాలు చేయగా అక్కడ 3 కేజీలో హాల్ మార్కు లేని బంగారు అభరణాలు పట్టుబడ్డాయి దీనితో వారు వాటిని సీజ్ చేశారు ఈవిషయాన్ని తెలుసుకున్న మొగతా వ్యాపారులు హుటా హుటిన షాపులను మొత్తం మూత వేవారు అంటే ఇంత కాలము మనందరిని బంగారు వ్యాపారులు మోసము చేసి మాల్ మార్కు లేకుండా ఉండే బంగారాన్ని విక్రయించారా అంటు వినియోగదారులు అవాక్ అవుతున్నారు.మొత్తం మీద సోమవారము బంగారు బజారు మొత్తం బోసిబోయింది

## బసవేశ్వరుల అలోచనలు అచరణలో పెట్టాలి



**నంద్యాల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త ప్రతినిధి :** బసవేశ్వరుల అలోచనుల అచరణలో అమలు చేసి సమానత్వము సౌభ్రాతృత్వం సామాజిక న్యాయం వంటిఒ విలువలను కాపాడాలని జిల్లా కలెక్టరు రాజకుమారి పేర్కొన్నారు. సోమవారము కలెక్టరేట్లఓని పిజేఅర్‌యస్‌హాల్లో నిర్వహించిన మహాత్మ బజవూశ్వరుల 893వ జయంతి వేడుకల సందర్భముగ ఇఅయన చిత్ర పటానికి కలెక్టరు పూలమాల అర్పించి పుష్పాం.జలి ఘటించారు. కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వ అదేశాల మేరనఉ జిల్లా వ్యాప్తంగా మహాత్మ బసవూశ్వరుల 893వ జయంతి వేడుకలు జరుపుకుంటున్నా మన్నారు. బసవన్నగా ప్రసిదిద్ధ చెందినబసవేశ్వరులు 12 శతాబ్దానికి చెందని మహనీయ సామాజిక సంస్కర్త తాత్వికుడి సమానత్వ వాదిగా చరిత్రలో చిరస్థియిగా నిలిచారన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో జిన్మంచిన బసవేశ్వరులక కులవివక్షకు వ్యతిరేకముగా పోరాడుతూ స్త్రీ, పురుసు సమానత్వాన్ని ప్రోత్స హించారని కలెక్టరు చెప్పారు.

## జనగణన-2026 స్వీయ లెక్కింపు పై బనగానపల్లెలో ద్విదిన వర్క్‌షాప్




**బనగానపల్లె, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జనగణన–2026 స్వీయ లెక్కింపు పై ద్విదిన వర్క్‌షాప్‌ను ఐక్యూఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. లలిత ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ లలిత మాట్లాడుతూ జనగణన–2026 దేశానికి అత్యంత ముఖ్యమైన కార్యక్రమమని తెలిపారు. స్వీయ లెక్కింపు విధానం ద్వారా ప్రతి పౌరుడు తన వివరాలను సులభంగా నమోదు చేసుకునే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా అధ్యాపకులు, సిబ్బంది స్వీయ లెక్కింపు ప్రక్రియపై స్పష్టమైన అవగాహన పొందుతారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం వల్ల జనగణన సమగ్రంగా, నమ్మకంగా సాగుతుందని అన్నారు. కళాశాల స్థాయిలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో చైతన్యం పెరుగుతుందని పేర్కొన్న ఆమె, వర్క్‌షాప్‌లో నేర్చుకున్న విషయాలను ఇతరులకు తెలియజేసి, వారిని కూడా స్వీయ లెక్కింపులో పాల్గొనడానికి ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ఐక్యూఏసీ బృందాన్ని అభినందించారు. తదుపరి ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. కె. బాడే సాహెబ్, వాణిజ్య విభాగ ఉపన్యాసకులు డా. కె. నాగతిమ్మయ్య వక్తలుగా పాల్గొని స్వీయ లెక్కింపు ప్రక్రియను దశల వారీగా వివరించారు. నమోదు సమయంలో ఎదురయ్యే సమస్యలు, సందేహాలకు సమాధానాలు ఇస్తూ పాల్గొనేవారి ప్రశ్నలను నివృత్తి చేశారు. ఈ వర్క్‌షాప్‌కు ఐక్యూఏసీ ప్రతినిధి డా. జి. నీతమ్మ సమన్వయకర్తగా వ్యవహరించారు. బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొని స్వీయ లెక్కింపు విధానంపై అవగాహన పొందారు.

## తిమ్మరాజును పరామర్శించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



**బనగానపల్లె, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** పట్టణంలోని గ్రామ పంచాయతీ స్వీపర్ తిమ్మరాజును పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పరామర్శించారు. తిమ్మరాజు ఇటీవల అస్వస్థతకు గురై నంద్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో గుండె శస్త్రచికిత్స చేయించుకుని ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న బీసీ రాజారెడ్డి సోమవారం పంచమపేటలోని తిమ్మరాజు నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆర్థిక సాయం అందజేశారు. తిమ్మరాజుకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట కాలనీవాసులు పాల్గొన్నారు.

## యాగంటి లో నందీశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు



**బనగానపల్లె, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** మండలంలోని ఎర్రమల కొండల్లో వెలిసిన ప్రముఖ పుణ్యక్షేత్రం యాగంటి ఉమామహేశ్వర దేవస్థానంలో సోమవారం బసవ జయంతి సందర్భంగా నందీశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఆలయ ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ బండి మోళేశ్వర రెడ్డి, అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, రాఘవేంద్ర శర్మ, దేవేంద్ర శర్మ, ప్రవీణ్ శర్మలు మాట్లాడుతూ బసవ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. నందీశ్వర స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక అలంకారాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఆలయ సిబ్బంది రమేష్, ప్రసాద్‌ల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు సమన్వయంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని నందీశ్వర స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

## చదువుకున్న పాఠశాలకు ఉపయోగపడడం నా అదృష్టం..



**చాగలమర్రి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** నా చిన్ననాటి తనంలో చదువుకున్న పాఠశాలకు నేను ఉపయోగపడడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని చక్రం బీడీ అధినేత ముల్లా షబ్బీర్ అహ్మద్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు 2,50,000 విలువ గల 40 సీసీ కెమెరాలు చక్రంబేడి అధినేత ముల్లా షబ్బీర్ అహ్మద్ వితరణ చేయడంతో సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవయ్య ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ పూర్వపు విద్యార్థి అయినా షబ్బీర్ అహ్మద్ పాఠశాలకు గతంలో మెయిన్ గేటు ఏర్పాటు చేసి ఇప్పుడు సీసీ కెమెరాలు డొనేట్ చేయడం ఆయన మంచి మనసుకు నిదర్శనం అన్నారు. విద్యను అందించిన పాఠశాల ను మరచిపోకుండా సాయం అందించడం జరిగిందన్నారు. గతంలో కూడా మరి కొందరు పూర్వక విద్యార్థులు పాఠశాలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఐ డి కె శాస్త్రి, శివశంకర్, విజయకుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భూమా కుటుంబం అండగా ఉంటుంది..

**: ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ..**



**చాగలమర్రి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** సీనియర్ తెలుగుదేశం నాయకుడు భూమా కుటుంబ అనుచరుడు ఆర్కే రామ్ ఇటీవల మృతి చెందడం జరిగింది. చనిపోయిన సమయానికి అందుబాటులో లేకపోవడంతో సోమవారం ఎమ్మెల్యే భూమా అ ఖిలప్రియ చాగలమర్రి కి చేరుకొని ఆర్కే రామ్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎల్లవేళలా భూమా కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈమె వెంట ఆన్సర్ భాష మోలాలి, నాగరాజు యాదవ్, జెట్టి నాగరాజు, తదితరులు ఉన్నారు.

## స్పోర్ట్స్ హాస్టల్ అడ్మిషన్ కై కలెక్టర్‌కు వినతి



**కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** కర్నూలులో స్టేడియంలో 26 సంవత్స రలు గా కొనసాగుతున్న శాయి స్పోర్ట్స్ హాస్టల్‌కు అడ్మిషన్ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం క్రీడా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు, సురేంద్ర, క్రీడా సంఘాల జేఏసీ నాయకుడు నాగరత్నమయ్య,రాష్ట్ర కిక్ బాక్సింగ్ సంఘం ప్రధాన కార్యదర్శి నరేంద్ర ఆచారి లు మీడియాతో మాట్లాడారు.26 సంవత్సరాలుగా కర్నూలులో విజయవంతంగా నడుస్తున్న శాయి హాస్టల్ ను తిరుపతికి తరలించే కుట్రలో భాగంగానే ఉద్దేశపూర్వకంగా అడ్మిషన్ నోటిఫికేషన్ ఇవ్వడం లేదు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నోటిఫికేషన్ జారీ కాకపోవడంతో కొత్త క్రీడాకారుల ఎంపిక నిలిచిపోయిందని,దీంతో రాయలసీమ ప్రాంత పేద, గ్రామీణ క్రీడాకారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని వారు పేర్కొన్నారు.శాయి స్పోర్ట్స్ హాస్టల్ అంశాన్ని ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు పోస్టుకార్డు ఉద్యమం చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఇప్పటికే కర్నూలు జిల్లా వ్యాప్తంగా క్రీడాకారులు, క్రీడాభిమానులు, ప్రజల నుంచి సేకరించిన మూడు వేల పోస్టు కార్డులను వినతులతో సహా ప్రధానమంత్రి కార్యాలయానికి పంపించామని వివరించారు.శాయి సెంటర్‌ను కర్నూలులోనే యథాతథంగా కొనసాగిస్తూ,202627 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని క్రీడా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**కర్నూలు అర్బన్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని కోడుమూరు రోడ్డులో ఛత్రపతి శివాజీ సర్కిల్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కల్లూరు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకుడు మల్లెల పుల్లారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీ బైరెడ్డి శబరి కేంద్రంలో రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం ముందుండి పార్లమెంటులో మన సమస్యలపై గళ మెత్తుతున్నారని ఆమె సేవలను కూడా ప్రశంసించారు. ఈ వేడుకల్లో పార్టీ నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జయప్రదమైన సిఐటియు 17వ రాష్ట్ర మహాసభలు




**కర్నూలు సీటీ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** ఈనెల 17వ తేదీ నుండి 19వ తేదీ వరకు నంద్యాలలో జరిగిన సిఐటియు 17వ రాష్ట్ర మహాసభలు జయప్రదంగా ముగిశాయని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.ఎస్ రాధాకృష్ణ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి అంజిబాబు తెలియజేశారు 17వ తేది జరిగిన కార్మిక ప్రదర్శనలో వేలాదిమంది కార్మికులు పాల్గొన్నారు బహిరంగ సభలో ఆల్ ఇండియా సిఐటియు ప్రధాన కార్యదర్శి యలమరం కరీం ఆల్ ఇండియా ఉపాధ్యక్షురాలు కే హేమలత ఆల్ ఇండియా కోశాధికారి కే సాయిబాబు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులుఏ .వి నాగేశ్వరరావు సిహెచ్ నరసింహారావు పాల్గొని ప్రసంగించారని తెలిపారు ప్రతినిధుల సభలో 28 జిల్లాల నుండి 578 మంది ప్రతినిధులు పాల్గొని 34 మంది జిల్లాల ప్రతినిధులు గాను 44 మంది రంగాల నుండి చర్చలలో పాల్గొన్నారు అని తెలిపారు. చర్చల అనంతరం రాబోవు కాలంలో కార్మికుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించాలని తీర్మానం చేసినట్లు వారు తెలియజేశారు కనీస వేతన అమలుకై ఉద్యమాలు కొనసాగించాలని తీర్మానం చేసినట్లు వారు తెలిపారు.

## ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**కౌతాళం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** కౌతాళం మండల కేంద్రమైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు చెన్న బసప్ప, స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చెన్న బసప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు. కార్యక్రమంలో మంజునాథ, రహిమాన్, సిద్దు, రామచంద్ర, భీమయ్య, పుగ్గి నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవరంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**పాములపాడు, ఏప్రిల్ 20, ప్రభాతవార్తః** పాములపాడు మండలం రుద్రవరం గ్రామంలో టీడీపీ నాయకులు ఉశేన్‌బాష ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి రా ష్ట్ర సివిల్ సప్లయి డైరెక్టర్ మహేష్‌నాయుడు హాజరయి కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సుదీర్ఘ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషిచేశారని రాష్ట్రం విడిపోయాక ఆంధ్రరాష్ట్రానికి కూడ ఆయన ఎనలేని సేవలు అందిస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రితోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉశేన్‌బాష, మధుకృష్ణ, అంకన్న, రామసుబ్బయ్య, రామకృష్ణ, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాంటిస్సోరి పాఠశాలల స్వర్ణోత్సవ వేడుకలు







**కర్నూలు విద్య, ఏప్రిల్ 20, ప్రభాతవార్తః** మాంటిస్సోరి పాఠశాలల స్వర్ణోత ్సవ వేడుకల్లో భాగంగా మరో అద్భుత కార్యక్రమం వర్ణశోభితంగా వికసించింది. ఆర్ట్ ఎక్ ్ప్రెషన్స్ పేరుతో మాంటే ఇంటర్నేషనల్ పాఠశాల వేదికగా ఈ ఆర్ట్స్ ప్రదర్శన 18, 19,20 తేదిల్లో అంగరంగవైభవంగా నిర్వహించడం జరిగింది. ఈప్రదర్శనలో విద్యార్థులచే తీర్చిదిద్దబడిన 2.500 కళారూపాలు, రంగుల చిత్రాలు అద్భుతంగా ప్రదర్శించబడ్డాయి. కార్యక్రమంలో కేవలం మాంటిస్సో రి బృంద పాఠశాలల విద్యార్థులు మాత్రమే కాకుండా కర్నూలులోని వివిధ పాఠశాలలు సెంట్ జోసఫ్, రిడ్జ్, ఎడిఫై. అథీనా సిస్టర్ స్టాన్సిలాస్ పాఠశాలలు కూడ తమ తమ కళారూపాలతో వచ్చి ప్రదర్శనలో పాలుపంచుకోవడం ఎంతో ముదావహం. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకట్ గద్దం (ప్రతిష్టాత్మక ఈఎల్ఎల్ఈ అవార్డు గ్రహిత) హాజరయ్యారు. గౌరవ అతిథిగా సెంట్ జోసఫ్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ శౌరీలు రెడ్డి హాజరయ్యారు. ప్రదర్శితమైన అన్నిచిత్రాలు చూపరులను మంత్రముగ్దులను చేశాయి. ఈకార్యక్రమం ఎంతో స్ఫూర్తిగా నిలిచినందుకు ఆర్ట్ ఉపాధ్యాయులను, విద్యార్థులను సహకరించి వివిధ పాఠశాలల యజమాన్యాలను మాంటిసో ్రి విద్యాసంస్థల డైరెక్టర్ రాజశేఖర్, గాయని రాజశేఖర్ అభినందించారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**కొత్తపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్తః** మండల కేంద్రమైన కొత్తపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు టీడీపీ మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జీ నారపురెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా కొత్తపల్లి బస్టాండ్ సెంటర్‌లో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అపరచాణిక్యుడు, విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు 76వ వసంతంలోకి అడుగుపెట్టడం గర్వకారణం అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేధ్యేయంగా ఆయన నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంలో ఆయనకు ఆయనేసాటి అని కొనియాడారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. నాగంపల్లి సొసైటి చైర్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్, కో క్లస్టర్ కన్వీనర్ అమర్నాథ్ యాదవ్, టీడీపీ నాయకులు మోహన్‌యాదవ్ పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**బేతంచెర్ల, ఏప్రిల్ 20, ప్రభాతవార్తః** రాష్ట్ర ముఖ్యమంత్ర నారాచంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను స్థానిక టీడీపీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య ఆధ్వర్యంలో కేక్‌ను కట్‌చేసి జన్మదిన వేడుకలు నిర్వహించుకున్నారు. అనంతరం అన్నపూర్ణ చిన్నపిల్లల అనాధశ్రమంలో పండ్లు, బ్రెడ్‌లు పంపిణి చేశారు. రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరెన్నో ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా మొదలైన పెద్దమ్మతల్లి దేవర సంబరాలు



**రుద్రవరం, ఏప్రిల్ 20, ప్రభాతవార్తః** మండల కేంద్రం రుద్రవరంలో అంగరంగవైభవంగా పెద్దమ్మ తల్లి దేవర ఉత్స వాలు సోమవారం మొదలయ్యాయి. ఇందులో భాగంగా గ్రామపెద్దలు, కమిటీ సభ్యులు ఉదయాన్నే పెద్దమ్మ తల్లికి కాయకర్పూరంతో పూజలు నిర్వహించారు. అలాగే శిరివెళ్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాము, ఎస్ఐ జయప్పలు దేవర ఉత్స వాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పెద్దమ ్మ తల్లి దేవర ప్రశాంతవాతావరణంలో జరిగే విధంగా తిరునాలకు వచ్చే ప్రయాణికులకు బస్సు సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు. వైద్యశాలలు ఎక్కడికక్కడ ఏర్పాటు చేసి రుద్రవరం ప్రజలకు, దేవరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట పోలీస్‌బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈబందోబస్తు కార్యక్రమాలను ఆళ్లగడ్డ డిఎస్పీ శ్రీనివాసరావు తనిఖీచేశారు. అనంతరం అమ్మవారు దేవర ఉత్స వాలకు ముస్తాబవుతున్న చలువపందిర్లను ఏర్పాటు చేశారు. గ్రామపెద్దలు భక్తుల కోసం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దేవరకు వచ్చే భక్తాదులందరు సుఖసంతోషాలతో ప్రశాంతవాతావరణంలో అమ్మవారిని దర్శించుకోవాలని కోరుతున్నామన్నారు.

## తవ్వారు.. వదిలేశారు..

**: నెల రోజులకు పైగా గుంతలు తవ్వి వదిలేయడంతో రైతులు,ప్రజలు ఇక్కట్లు..**

**: ఓ ప్రైవేట్ టవర్ సిబ్బంది నిర్వాకం**



**చిప్పగిరి,ఏప్రిల్ 20,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చిప్పగిరిలో బస్టాండ్ ఆవరణ నందు ఓ ప్రైవేటు సెల్ టవర్ సిబ్బంది గుంతలు తవ్వి పూడ్చకుండా అలాగే వదిలేయడంతో ప్రయాణికులు రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మండల కేంద్రానికి వివిధ పనులనిమిత్తం కార్యాలయాలకు, బ్యాంకుకు, రైతులు ప్రజలు,పాఠశాల,కళాశాలకు విద్యార్థినీ,విద్యార్థులు,వెలుగు కార్యాలయానికి పొదుపు మహిళలు వందలాది మంది వచ్చి వెళ్తుంటారు.అయితే బస్టాండ్ ఆవరణ నందు పెద్ద పెద్ద గోతులు అలాగే వదిలేయడంతో ప్రయాణానికి తీవ్ర అవస్థలు పడుతున్నారు.అంతేకాక గుంతకల్ నుంచి ఆలూరుకు ఈ టవర్ కేబుల్ వర్క్ పనులు జరుగుతుండగా కొందరి రైతుల పొలాలలో సైతం వారికి తెలియకుండా త్రవ్వకాలు జరిపి,వాటిని సరిగ్గా పూడ్చకుండా వదిలేశార అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీంతో రైతులు వేసవి దిక్కులు దున్నుకునేందుకు పొలాలకు వెళ్లి చూస్తే పెద్దపెద్ద గోతులు త్రవ్వి వదిలేయడంతో రైతులు లబోదిబోమంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు,పోలీసులు చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు సకాలంలో చేపట్టి గుంతలు పూడ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన నేత సీఎం చంద్రబాబు

– సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం – రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ



**దేవనకొండ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త;** దేశ రాజకీయాల్లో సంచలనంసృష్టించిన నేత సీఎం చంద్రబాబునాయుడు అని, సీఎం చంద్రబాబుతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేర్కొన్నారు. మండలకేంద్రమైన దేవన కొండలో సోమవారం సీఎం చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ కేకు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్ణాంధ్ర నిర్మాత, అమరావతి సృష్టికర్త, కోట్లాది మంది ఆంధ్రులకు మార్గనిర్దేశకులు సీఎం చంద్రబాబునాయుడు అని తెలిపారు. ప్రజా నాయకుడు, ప్రజా సంక్షేమానికి కట్టుబడిన నేత చంద్రబాబునాయుడు అని తెలిపారు. గ్రామస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనకు సీఎం కృషి చేస్తున్నారన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, నాయకులు ఉచ్చీరప్ప, రామారావునాయుడు, మల్లయ్య కాకర్ల శాంతికుమార్, వెంకప్ప, రామాంజనేయులు, ఉమేష్, బడేశా, లక్ష్మన్న, సూరన్న, వీరాంజినేయులు, రంగన్న, శేఖన్న, వెంకటేష్, కారన్న, వెంకటేష్, వెంకటరెడ్డి, సురేష్‌రెడ్డి, శ్రీరాములు, టీడీపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తగ్గలిలో ఘనంగా సి.ఎం.చంద్రబాబు జన్మదిన వేడుకలు



**తుగ్గలి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తుగ్గలిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల గ్రంధాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, రాష్ట్ర నాయకుడు బత్తిన వెంకటరాముడు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు మనోహర్‌చౌదరి, సీనియర్ నాయకుడు వెంకటస్వామి కేక్ కట్‌చేసి స్వీట్లను పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతు నవ్యాంధ్ర అభివృద్ధి చంద్రబాబునాయుడు విజన్ వలనే సాధ్యమని కొనియాడారు. సి.ఎం.76వ వసంతంలోకి అడుగుపెడుతున్న ఆయన నిండు నూరేళ్ళు ఆయురాగ్యోలతో ఉండి రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అంధించాలని వారు ఆకాక్షించారు. వెంకటస్వామి, చంద్రన్న. వెంకట్రాముడు చౌదరి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సంగాల కృష్ణ, ఎస్టీసెల్ జిల్లా ఉపాధ్యాక్షుడు రాముసాయక్, ఎద్దులదొడ్డి శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఓబులేషు, డీలర్ తిమ్మప్ప, కృష్ణయ్య, పల్లె వెంకటేష్, మల్లికార్జున, బలరాముడు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



**తుగ్గలి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని హెడ్మాస్టర్ అగస్టీయన్ ఆధ్వర్యంలో బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కలిసి గ్రామంలో ప్రైవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు అంటూ నినాదాలు చేస్తు భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల మోజులో పడవద్దని ప్రభుత్వ పాఠశాలలో అనుభజ్ఞులైన ఉపాధ్యాయులు తోపాటు మెరుగైన వసతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వడం జరుగుతుందని కావున తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ చందునాయక్, సుధాకర్ పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జగద్గురు బసవేశ్వరస్వామి జయంతి



**ఆలూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** మహాత్మ జగద్గురు బసవేశ్వరస్వామి జయంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని కోటవీధి శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవాలయం నందు స్వామివారికి ఉదయం పంచామృతాభిషేకం, అర్చనలు బసవేశ్వరస్వామి కి విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీబసవేశ్వరస్వామి చిత్రపటాన్ని పురవీదుల గుండా ఊరేగించారు. వీరభద్రస్వామి వేషధారణతో పట్టణంలో ఊరేగించారు. ఈ మహోత్సవాన్ని తిలకించేందుకు పట్టణంలోని వీరశైవ లింగాత జంగం కుటుంబ సభ్యులు మరియు భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గవి సిద్దయ్యస్వామి, శంభులింగస్వామి, మంజుస్వామి, యుగందరస్వామి, మల్లికార్జునస్వామి, శివ రుద్రయ్య స్వామి, వీరశైవలింగాయత్ కమిటీ సభ్యులు వీరభద్రగౌడ్, మీ సేవ మల్లి, బసవరాజు గౌడ్, ఈశ్వర్‌గౌడ్, యువత భీమా, భద్రి, ఆనంద్, నవీన్ పాల్గొన్నారు.

## కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలి



**కర్నూలు విద్య, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలని పీడీఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు కె రమణకుమార్, ఏఐఎస్ఏ జిల్లా సహాయ కార్యదర్శి పవన్ సాయిలు పేర్కొన్నారు. సోమవారం వారు పీజీఆర్ఎస్ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యాసంస్థల్లో పనిచేసే ఫ్యాకల్టీని కూడ మీరు అడ్మిషన్ చేయిస్తేనే మీకు జాబ్ ఉంటుందని నిబంధన పెట్టి ఫ్యాకల్టీని కూడ వీధి వీధుల తిప్పుతున్నారని పేర్కొన్నారు. నాయకులు వీరేష్, రాము, వెంకటస్వామి పాల్గొన్నారు.

## కాలేజిలో 15 మొబైల్‌పోన్‌లు మాయం



**నంద్యాల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో విద్యార్థులకు చెందిన 15 మొబైల్ పోన్‌లు మాయం అయినట్లు విద్యార్థులు మీడియాకు తెలిపారు.వారు తెలిపిన వివరాల మేరకు డిగ్రీ రెండవ సంవత్సరము పరీక్షలు నిర్వహిస్తుండగా విద్యార్థులు అ పరీక్షలు వ్రాసేందుకు కాలేజికి వెళ్లారు అయితే పరీక్ష హాలోకి మొబైల్‌లుఅనుమతి లేనందుకు అలాగే అందరు ఒకే కాలేజికి సంబందించిన వారు కావడముతో అందరు కలిసి ఒక బైకు డిక్కీలో వేసి పరీక్ష రాజి ఇచ్చే సరికి అందులో 15 పోన్‌లు మాయం అయినట్లు చెప్పారు. ఈవిషయంపై కాలేజి సిబ్బందికి పిర్యాదు చేయగా మాకు సంబందము లేదని చెప్పారు దీనితో తామంతా మూడవ పట్టణ పోలీసుస్టేషన్‌కు వచ్చి పిర్యాదు చేశామని చెప్పారు.

## ఘనంగా బసవ జయంతి వేడుకలు

**హాలహర్వి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త;** మండలంలోని బాపురం, విరుపాపురం, చింతకుంట, నిట్రవట్టి, గూళ్యం గ్రామాల్లో సోమవారం బసవ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బసవేశ్వరస్వామికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, గణపతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం నందికోలు, ఖడ్గ ప్రదర్శన, మంగళహారతులు, పల్లకిసేవ తదితర ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. బసవన్నలను రంగులతో ముస్తాబు చేసి బసవేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

## డిప్యూటీ సీఎం కోలుకోవాలని పూజలు..



**దేవనకొండ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త;** ఆలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి తెర్నెక్ వెంకప్ప సోమవారం దేవనకొండలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ సంపూర ఆరోగ్యవంతులుగా తొందరగా కోలుకునేటట్లు ఆశీర్వదించాలని కోరుతూ వెంకటేశ్వరస్వామి వారికి 101 టెంకాయలను సమర్పించారు.ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం కూటమి ప్రభుత్వంలో గిరిజన గ్రామాలను సందర్శించి రోడ్లు వేయిం చడం, మౌలిక సదుపాయాలైన విద్యుత్, తాగునీరు సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు. జలజీవన్ మిషన్ ప్రాజెక్టులో భాగంగా ఇంటింటికి కుళాయి, నీటి సౌకర్యం కల్పించాడన్నారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ గిరిజన గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నాడన్నారు. జనసేన పార్టీ వీర మహిళ, ఆలూరు వ్యవసాయ మార్కెట్‌యార్డు డైరెక్టర్ బి.సర్జో, జనసేన పార్టీ నాయకులు బడేసాబ్,ఉచ్చీరప్ప,రామాంజినేయులు, వీరేష్, చంటి, నాగరాజు, సతీష్, బాలు, బ్రహ్మ, పెద్దయ్య, చిన్నరాముడు, లక్ష్మన్న, శివశంకర్, సిద్ధప్ప, మహిళలు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న అలువాల గ్రామస్థులు



**గోనెగండ్ల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అలువాల గ్రామంలోని ప్రజలు మానవత్వంను చాటుకున్నారు.సోమవారం గ్రామంలో అనాధ వ్యాక్తి బస్‌షెల్టర్‌లో మృతి చెందాడు.దీన్ని గమనించిన గ్రామస్థులు శవానికి దహన సంస్కారాలు చేసేందుకు ముందుకు వచ్చారు.మానవత్వను చాటుకున్నారు.హిందు,మస్లీంలు చేయి చేయికలిపి సొమ్మును పోగుచేసి ముస్లీం మతాచారం ప్రకారం మృతి చెందిన వ్యక్తికి దహన సంస్కారాలు నిర్వహించారు. అనాధ శవాన్ని గౌరవ ప్రధంగా వీడ్కోలు పలకడంతో గ్రామస్థులను పలువురు ప్రశంసించారు.

## ఘనంగా సిఎం నారా చంద్రబాబు జన్మదినవేడుకలు



**పగిడ్యాల, ఏప్రిల్ 20,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం బీరవోలులో మాజీ జెడ్పీటిసి చిమ్మె బిచ్చన అధ్వర్యంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. కేక్ కట్‌చేసి అందరి అందజేశారు. టిడిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని నెహ్రూనగర్‌లో టిడిపి సీనియర్ నాయకులు రామస్వామి వంగల రామిరెడ్డి, జల్లి శ్రీనివాసులు, బండారు శ్రీనివాసులు ఆధ్వర్యంలో సిఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడులకు ఘనంగా నిర్వహించారు. నిండు నూరేళ్ల ఆరోగ్యంగా జీవించాలనీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంటస్వామిగౌడు, ఇమ్మడి రవి చౌదరి , సొసైటీ డైరెక్టర్ ప్టిల గంగన్న, బండారు శ్రీనివాసులు, సురేష్‌గౌడు, మధుగౌడు, పోతులపాడు వెంకటరమణ, తెలంగాణ శ్రీను, యుగంధర్, పాల్గొన్నారు.

## ఘనంగా బిజ్జం 26వ వర్ధంతి వేడుకలు



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణంలోని బిజ్జం సత్యనారాయణరెడ్డి(బిజ్జంసత్యంరెడ్డి) 26వ వర్ధంతి వేడుకలు ఘనంగతా నిర్వహించారు.సోమవారము ఉదయం బిజ్జం కార్యాలయంలో బిజ్జం సత్యంరెడ్డి చిత్రపటానిక మారంరెడ్డి బాస్కరరెడ్డి నేతృతంతో ఘననివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంల శివవరము బాల్‌రెడ్డి, ప్రసాదరెడ్డి, గుంజలపాడు రామకృష్ణారెడ్డి, దండే శ్రీనివాసులు, చక్రదర్, ఏసన్న, సుజిత్ బిజ్జం, హెచ్‌ఆర్‌ఎఫ్ చైర్మన్ నంద్యాల జిల్లా అకుమల్ల, అబిమానులు నివాళ్లు అర్పించారు.

## హంపలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**మద్దికెర, ఏప్రిల్ 20, ప్రభాతవార్త;** మద్దికెర మండలంలోని హంప గ్రామంలో సోమవారంనాడు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి వన్నూరప్ప తెలిపారు. ఈనెల 14 నుంచి 24వ తేదీ వరకు జరిగే ప్రత్యేక పారిశుద్ధ్య పనుల్లో భాగంగా గ్రామంలో వీధులు శుభ్రం చేయడం జరిగింద న్నారు.పొడిచెత్త,తడిచెత్త వేరుచేయు విధానం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే





**గడివేముల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త;** శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరావు, ఏఓ ఎంబీఎన్ రాఘవేంద్రరావు సభను అలంకరించారు. భాగంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరావు మాట్లాడుతూ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థినీ, విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు వేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దుర్గా భోగేశ్వరస్వామి వారికి నాగభరణం, ముఖకవచం అందజేత



**గడివేముల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని దుర్గా భోగేశ్వరస్వామి దేవసా ్థలో స్వామివారికి నాగాభరణం, అమ్మవారికి ముఖకవచం భక్తులు సమర్పించారు. నాగాభరణం 1 కేజీ 223 గ్రాములు ఉండగా (రూ.4.40 లక్షలు) పల్నాడు జిల్లా వినుకొండ మండలం చీకటిగలపాలెం గ్రామానికి చెందిన బ్రహ్మారెడ్డి, బాలాకుమారి దంపతులు అందించగా, 0.463-200 మి.గ్రా. (సుమారు రూ.1.30 లక్షలు విలువ గల) అమ్మవారి ముఖ కవచం నంద్యాలకు చెందిన అట్రావణం రాజారావు, వసంత సుందరమ్మ దంపతులు దేవస్థానానికి బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ కందిశీను, ఆలయ ధర్మకర్తల మండలి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటే గుర్తుకు వచ్చేది చంద్రబాబు..



**మంత్రాలయం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త;** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను సోమవారం మంత్రాలయంలో ఘనంగా నిర్వహించారు.మంత్రాలయం నియోజకవర్గలో రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదరి ్శ పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు, టీడీపీ రాష్ట్ర కార్యదరి ్శ పాలకుర్తి శ్రీనివాసరెడ్డి కేకు కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రాలయం సీనియర్ నాయకులు పన్నాగ వెంకటేశప్పస్వామి, అమరనాథ్‌రెడ్డి, విజయరామిరెడ్డి, అబ్దుల్, నరసింహులు, తిక్కస్వామిగౌడ్, సంకప్ప, హనుమంతు, రామకృష్ణ, యోబు పాల్గొన్నారు.

## ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విధానం రైతులకు ఉపయోగకరం



**మంత్రాలయం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త;** తొలకరి వర్షాలు పడే ముందు భూమి తీవ్ర ఎండల ప్రభావం నుంచి రక్షించేందుకు ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విధానం రైతులకు ఎంతో ఉపయోగకరమని ఏఓ గణేష్ పేర్కొన్నారు. సోమవారం రైతులకు ఈ విధానంపై ఏఓ వివరించారు. ఈ విధానంద్వారా భూమికి సహజ సిద్ధంగా సారవంతమవు తుందని, రైతులు తక్కువ పెట్టుబడితో మంచి లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. మంత్రాలయం ప్రకృతి వ్యవసాయ ఏపీసీఎన్‌ఎఫ్ ఇన్‌చార్జి మాట్లాడుతూ నూనె జాతులు, గడ్డి జాతులు, తీగ జాతులు, ఆకుకూరలు, కూరగాయలు, అపరాలు వంటి 32 రకాల విత్తనలను కలిపి 13 కిలోలల విత్తనాలను ఒకేసారి పొలంలో వెదజల్లారు. ఈ విధంగా విత్తనాలను చల్లి సాగు చేయడం వల్ల భూమిలో సహజసిద్ధంగా నత్రజని కార్బన్ పదార్థాలు ఏర్పడి నేల సారవంతంగా మారుతుందని వివరించారు. ప్రీ మాన్సూన్ పద్ధతి ద్వారా భూమిలో తేమ నిల్వ ఉండి నీరు త్వరగా ఆవిరి కాకుండా కాపాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తిరుమల్‌రెడ్డి, పద్మశ్రీ, హరినాథ్‌రెడ్డి, శాంతరాజు, లక్ష్మి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ప్రజలు మెచ్చిన నేత చంద్రబాబునాయుడు



**హొళగుంద, ఏప్రిల్ 20, ప్రభాతవార్త;** ప్రజలు మెచ్చిన నేత సీఎం చంద్రబాబునాయుడు అని టీడీపీ మండల ప్రధానకార్యదరి ్శ ఈబీజీ గోవింద్‌గౌడ్ పేర్కొన్నారు. ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు టీడీపీ మండల ప్రధాన కార్యదరి ్శ ఈబీజీ గోవింద్‌గౌడ్ సోమవారం మండలకేంద్రమైన హొళగుందలోని రైస్‌మిల్ వద్ద సీఎం చంద్రబాబునాయుడి 76వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేకు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. స్థానిక నాయకులు ఈబీజీ గోవింద్‌గౌడ్‌కు పూలమాలలు, శాలువాలు వేసి సన్మానించారు. టీడీపీ సీనియర్ నాయకులు పంపాపతి, యారిస్వామి, జనసేన మండల కన్వీనర్ అశోక్, రామంజి, టీడీపీ యువ నాయకులు ల్యాబ్ గిరి, మోయిన్, సింధువాలం మాలి, వెంకటేష్, రారావి సిద్దు, అమన్, హసనుల్లా, ఈబాదుల్లా, మల్లయ్య, రంగ, రమేష్ పాల్గొన్నారు.

## విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ సాధ్యం



**హొళగుంద, ఏప్రిల్ 20, ప్రభాతవార్త;** విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ సాధ్యమని ప్రజా నాయకుడు చిన్నహ్యాట శేషగిరి పేర్కొన్నారు. సోమవారం హొళగుంద ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యలో ప్రతిభ కనబరిచి టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు ఘన సన్మాన కార్యక్రమాన్ని ప్రజా నాయకుడు చిన్నహ్యాట శేసగిరి తనయుడు అశోక్‌ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దల సమక్షంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో టాపర్‌గా నిలిచిన సందేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. పల్లెటూరిలో జన్మించి కన్నడ మాధ్యమంలో చదువుకున్నప్పటికీ మొదటి సంవత్సరంలో తెలుగు భాషలో పరీక్షలు రాసి జిల్లా టాపర్‌గా నిలవడం సంతోషంగా ఉందని చెప్పారు. అలాగే ముస్కాన్ కూడా విశేష ప్రతిభ చాటాడన్నారు. విద్యార్థులను సన్మానించి, వారు చదువులో రాణించేలా ప్రోత్సహిస్తామన్నారు. బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్‌సుభాన్, సొసైటీ డైరెక్టర్ దుర్గయ్య, మురళి, సీనియర్ నాయకులు పంపాపతి, ఎర్రిస్వామి, దిడ్డి వెంకటేష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఫిల్డ్ అసిస్టెంట్ గోపాల్



**గోనెగండ్ల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** గోనెగండ్ల మండలం పరిధిలోని పుట్ట పాశం గ్రామ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో లింగందిన్నె గ్రామానికి చెందిన ఫిల్డ్ అసిస్టెంట్ గోపాల్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వారు అందించిన సమాచారం మేరకు లింగందిన్నె గ్రామానికి చెందిన గోపాల్ గత12 ఏళ్లుగా ఉపాధిహామీపథకంలో లి ంగందిన్నె గ్రామంకు ఫిల్డ్‌అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. ఈయనకు భార్య ఈరమ్మ ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సోమవారం గ్రామంలో ఉపాధి పనులు ముగించుకొని మస్టర్‌లను తీసుకొని గోనెగండ్లలోని ఉపాధి హామీ కార్యాలయంలో కూలీల పేర్లు ఎక్కించేందుకు మధ్యహ్నం తన ద్విచక్రవాహనంలో బయలు దేరారు.పుట్టపాశం గ్రామ శివార్ల లకు రాగానే ఎదురుగా ఎమ్మిగనూరు నుంచి బోలేరో వాహనం వేగంగా వచ్చి ద్విచక్రవాహనం పై వస్తున్న గోపాల్‌ను డీ కొట్టింది. దీంతో గోపాల్ వాహనం నుంచి ఎగిరి రోడ్డు పై పడ్డాడు.దీంతో తలకు, ఇతర భాగాలకు తీవ్రగాయాలయ్యాయి.తీవ్రరక్తస్రావం జరిగింది. గోపాల్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలంకు చేరుకొని విచారణ చేశారు.మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని సిఐ చంద్రబాబు తెలిపారు.

## జనసేన అధినేత త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు



**కర్నూలు విద్య, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న తెలుగురాష్ట్రాల ప్రజలు, మెగా అభిమానులు అందోళన చెందారని జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కో ఆర్డినేటర్ చింతా సురేష్ అన్నారు. పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని సోమవారం స్థానిక అగ్రసేని హాస్పిటల్ సమీప శివాలయంలో శివాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి శివునికి 101 కొబ్బరికాయలు సమర్పించారు. జనసేన నాయకులు శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పివివి సుబ్బయ్య, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, మధు, గంగాధర్, సుమలత, అనిత, పద్మావతి, బజారి, షబ్బీర్, కొండల్, సతీష్, కృష్ణానాయుడు, నగేష్, రంగయ్య, చంద్రమౌళి, ఆశోక్ పాల్గొన్నారు.

## శ్రీరాముల వారికి గంధలేపన సేవ



**కర్నూలు విద్య, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** శరీన్‌నగర్‌లోని నాయిబ్రహ్మణ వీధిలో గల సద్గురు త్యాగరాజ సీతారామాలయంలో అక్షయ తృతీయ సందర్భంగా శ్రీరాముల వారికి ఉదయం సుప్రభాతసేవ, మహాభిషేకం, అనంతరం శ్రీరాముల వారికి వైశాఖపు ఎండవేడిమి నుండి శాంతింపజేయడం కోసం గంధలేపన సేవ (గంధంతో స్వామివారిని అలంకరించడం) అనవాయితీ. అలాగే శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరసా ్వమికి గంధలేపన సేవను ప్రధాన అర్చకులు మాళిగి భానుప్రకాష్, అర్చకులు మాళిగి అనంత అభిరాంలు నిర్వహించారు. అనంతరం మహా నైవేద్యం, మహా మంగళహారతి నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు ప్రసాద్, కార్యదర్శి నాగరాజులు మాట్లాడుతూ 35 సంవత ్సరాల క్రితం తమ నాయిని బ్రహ్మణపెద్దలు ఈ ఆలయాన్ని నిర్మించారని అప్పటి నుండి ఈ ఆలయంలో వివిధ రకాల సేవలు అంగరంగవైభవంగా సాంప్రదాయపద్ధతిలో నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో అంబిక, నాగరాజు, మాళిగి పావని, గౌతమ్, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాములపాడులో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**పాములపాడు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** పాములపాడు మండల కేంద్రంలో టీడీపీ క్లస్టర్ ఇంచార్జీ బి వెంకటేశ్వర్‌రావు, సొసైటి చైర్మన్ రాయపాటి గోవిందుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినవేడుకలు నిర్వహించారు. కేక్ కట్‌చేసి ముఖ్యమంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారని ఆయన ఆరోగ్యం బాగుండాలని, రాష్ట్రానికి ఎన్నోసేవలు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు నాయిని మధుసూధన్‌రావు, తెలుగు యువత అధ్యక్షులు కరీం బాష, నాయకులు నాగరాజు, సతీష్, లేపాక్షి, శివశంకర్, మనోహార్, నాగశేషులు, మల్లిఖార్జున, బన్నీ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో మాన్యంభూములు కౌలుకు వేలంపాట



**కొత్తపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొత్తపల్లిలోని తాండవ మల్లేశ్వరస్వామి, ఆంజనేయస్వామి ఆలయాల మాన్యం భూములను ఈనెల 22 బుధవారం కౌలు వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఏవో కార్తీక్ తెలిపారు. గ్రామపెద ్దల ఆధ్వర ్యంలో ఆంజనేయస్వామి తాండవ మల్లేశ్వరస్వామి ఆలయాలకు సంబంధించిన 58 ఎకరాల మాన్యం భూమి కౌలుకు వేలం పాట నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 10 గంటలకు వేలం పాట ప్రారంభం అవుతుందని వేలంలో పాలొ ్గనదలిచిన వేలం ప్రారంభానికి ముందుగా పాటదారుడు రూ.2 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చున్నారు. అసక్తిగల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మైపర్‌లో విజయవంతమైన ప్లేస్మెంట్ డ్రైవ్




**కర్నూలు విద్య, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల నందు సోమవారం ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. డివిస్ ల్యాబ్ నందు వివిధ డిపార్టుమెంట్‌లకు అనగా ప్రొడక్షన్ క్యూ ఏ క్యూ సి, ఆర్ అండ్ డి వివిధ డిపార్టుమెంట్‌లకు రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ నిర్వహించడం జరిగింది. ముందుగా రాత పరీక్ష తర్వాత హెచ్‌ఆర్‌ఓ ద్వారా ఎంపిక కార్య క్రమం నిర్వహించడం జరిగింది. మొత్తం 100 మంది విద్యార్థులు హాజరవగా 40 మందిని వివిధ పొజిషన్లకు అఫర్ లెటర్ ఇవ్వడం జరిగింది. ఉద్యోగం పొందిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్, భాస్కర్, ప్రశాంత్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాంకో సిమెంటు వారు ప్రభుత్వాసుపత్రికి ఆక్సిజన్, కాన్సన్ ట్రేటర్లు అందజేత

**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రికి సోమవారం రాంకో సిమెట్స్ వ్యవస్థాపకుని 132వ జన్మదినం సందర్భంగా సామాజిక బాధ్యతలో భాగంగా నంద్యాల జిల్లాలోని ప్రభుత్వ ఆరోగ్యసంస్థలకు ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లను అందజేశారు. ఈకార్యక్రమంలో భాగంగా అవుకు కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌కు 4, బనగానపల్లె ఏరియా ఆసుపత్రికి 6 అందజేయడం జరిగింది. ఈపరికరాలు శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న రోగులకు అత్యంత అవసరమైన ఆక్సిజన్‌ను నిరంతరంగా సరఫరా చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయని ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో ఆక్సిజన్ సిలిండర్లపై అధారపడకుండా తక్షణ ఆక్సిజన్ సేవలకు ఎంతో ఉపయోగపడతాయని గ్రామీణ ప్రాంతాలో ్లని ఆరోగ్యకేంద్రాల్లో చికిత్స నాణ్యతను మెరుగుపరచడానికి సహాయపడతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో రాంకో యూనిట్ హెడ్ రాజా మీనాక్షి సుందరం, ప్రెసిడెంట్ అడ్మినిస్ట్రేషన్ ఎస్ రామరాజు, జూనియర్ జనరల్ మెనేజర్ రవికుమార్, ఏజీఎం శోభన్ బాబు, రాంకో సిమెంట్స్ కర్మాగార వైద్యాధికారి డా.వై శేనారెడ్డి, సీఎస్ఆర్ నాగరాజు, అవుకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తరుపున డా.అభినయ్, డా.కళ్యాణ శ్రీనివాస్ ఈపరికరాలను స్వీకరించారు. బనగానపల్లె ఏరియా ఆసుపత్రి తరుపున డా.గంధార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఈశ్వరమ్మలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆసుపత్రి వైద్యులు రాంకో సిమెంట్స్ సంస్థకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈపరికరాలు రోగుల ప్రాణాలు రక్షించడంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. సంస్థ భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.



04 page 21_04 page 21.qxd 20-04-2026 PM 10:29 Page 1



# మహిళల భద్రతే మా ప్రాధాన్యత : జిల్లా ఎస్పీ

**నంద్యాల ఏప్రిల్ 20 ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నడిగడ్డ ప్రాంతంలో మహిళల భద్రతను పర్యవేక్షించేందుకు మరియు స్థానిక సమస్యలను తెలుసుకునేందుకు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాణ్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో మరియు స్థానిక పోలీసులతో కలిసి ప్రత్యేక పర్యటన నిర్వహించి స్థానిక సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా అధికారులు ఇంటింటికీ వెళ్లి మహిళలతో నేరుగా మాట్లాడారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఎదురయ్యే ఇబ్బందులు, భార్యాభర్తల గొడవలు మరియు అసాంఘిక కార్యకలాపాలపై ఆరా తీశారు. స్థానికులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాత్రి వేళల్లో కొందరు యువకులు మద్యం సేవించి వాహనాలను అతివేగంగా నడుపుతున్నారన్న ఫిర్యాదు రావడంతో చర్యలు తీసుకోవాల్సిందిగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ గారిని ఆదేశించారు. ఖాళీ ప్రదేశాల్లో, బహిరంగంగా మద్యం సేవిస్తూ అల్లర్లు సృష్టించే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**నేరాల నియంత్రణకు కఠిన చర్యలు :** స్థానికుల ఫిర్యాదులపై స్పందించిన అధికారులు తక్షణమే ఈ క్రింది చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించారు.

**నిరంతర నిఘా:** నడిగడ్డ పరిసరాల్లో పోలీస్ గస్తీని పెంచుతాము. బీట్ పెట్రోలింగ్‌తో పాటు డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ ఉంటుంది... బహిరంగంగా మద్యం సేవించే ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం.

**జరిమానా విధింపు:** ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై, అతివేగంగా వాహనాలు నడిపేవారిపై ప్రత్యేక నిఘా ఉంచి జరిమానాలు విధిస్తాం. చిన్న సమస్యలను ప్రారంభంలోనే పరిష్కరిస్తే అవి పెద్ద నేరాలుగా మారకుండా అడ్డుకోవచ్చని తెలిపారు. అందుకే ప్రజల భాగస్వామ్యంతో చిన్నపాటి గొడవలను, అల్లర్లను అరికట్టడమే ఈ క్యాంపెయిన్ ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు.



**మహిళలకు సూచన :** మహిళల భద్రత కోసం ప్రభుత్వం రూపొందించిన శక్తి యాప్ ను ప్రతి ఒక్కరూ మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే 100 లేదా 112 నంబర్లకు సమాచారం అందించాలని, లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఎం. జావళి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఎక్సైజ్ అధికారులు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# అపర చాణిక్యుడు చంద్రబాబు 76వ జన్మదిన వేడుకలు

**: ఘనంగా నిర్వహించిన కర్నూలు జిల్లా తెలుగు తమ్ముళ్లు**
**: పేద మహిళలకు చీరలు అన్న క్యాంటీన్లో భోజనాలు పలు కార్యక్రమాలు**



**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కలిసి కర్నూలులోని పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు బి.టి. నాయుడు, సహకార సంఘ చైర్మన్ వెంకటేశ్వర్లు, విక్రమ్ సింగ్, నాగేశ్వరరావు యాదవ్, డాక్టర్ సంజీవ్ కుమార్ ప్రభాకర్, డి. జేమ్స్, కే.వి. పద్మలతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జన్మదిన కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు పంచుకున్నారు. నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని, ఆయన్ను సంపూర్ణ ఆరోగ్యంతో దేవుడు ఆశీర్వదించాలని కోరుకున్నారు. చిన్న వయస్సులోనే ప్రజా సేవలోకి వచ్చి, ముఖ్యమంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన నాయకుడిగా ఆయనను కొనియాడారు. చంద్రబాబు నాయుడు పరిపాలనలో సంస్కరణలు తీసుకువచ్చి ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. 2024 ఎన్నికల్లో ప్రజల మద్దతుతో తిరిగి అధికారంలోకి వచ్చి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి అన్నా క్యాంటీన్లకు 76 లక్షల రూపాయలు విరాళంగా ఇవ్వడం అభినందనీయం అన్నారు. అలాగే నారా లోకేష్ ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ముఖ్యమంత్రికి తోడ్పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేశారు.

## రాజకీయ దురంధరుడు చంద్రబాబు

**: ఆత్మకూరులో ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ..**
**: అన్న క్యాంటీన్ సందర్శన, పేదలకు స్వయంగా భోజనం వడ్డించిన ఎమ్మెల్యే ..**



**ఆత్మకూరు ఏప్రిల్ 20 ప్రభాతవార్త**
దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ధీశాలి, తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన నేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి కొనియాడారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినం సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. స్థానిక అన్న క్యాంటీన్ వద్ద కేక్ కట్ చేసి శ్రీశైలం నియోజకవర్గ ప్రజల తరఫున సీఎం చంద్రబాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా, టిడిపి పట్టణ, మండల అధ్యక్షులు వేణు గోపాల్, రవీంద్ర బాబు, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ ఓబులేష్, నాయకులు యుగంధర్ రెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి, షాబుద్దీన్, అబ్దుల్లాపురం బాషా, ఇస్కల రమేష్, రామ్మూర్తి, కొప్పరపు రవి, కమతం శంకర్, దినకర్, శంకర్ శర్మ, నబీ, రవి నాయక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా

**: జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ**

**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**



ప్రజల కోసం నిరంతరం పోరాడే మహానేత నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించిన నాయకుడు చంద్రబాబు నాయుడు గారేనని, ఆయన నాయకత్వంలోనే ఆంధ్రప్రదేశ్‌కు నిజమైన ప్రగతి సాధ్యమని స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో దూరదృష్టి గల నాయకత్వం లోపించడం వల్ల రాష్ట్రం వెనుకబడిందని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రజల సమస్యలపై పోరాడుతూ, ప్రభుత్వం వైఫల్యాలను బహిర్గతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు దీర్ఘాయుష్షుతో ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

## మార్కెట్ యార్డ్ లో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**కర్నూలు అర్బన్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి దార్శనికుడు, అమరావతి సృష్టికర్త రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు కర్నూల్ మార్కెట్ యార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు టి ఆర్ చౌదరి ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో 2 వేల మంది కి పైగా రైతులు, కూలీలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ బిటి నాయుడు. చైర్మన్ అజ్మత్ బీ, వైస్ ఛైర్మన్ శేషగిరి శెట్టి, టీడీపీ జనరల్ సెక్రటరీ నాగరాజు యాదవ్, నగర అధ్యక్షుడు రవి కుమార్, మార్కెట్ యార్డు సెక్రటరీ ఆర్. జయలక్ష్మి, మార్కెట్ యార్డు డైరెక్టర్లు మారుతి శర్మ, మాధవ స్వామి, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని అన్నారు. ఎన్నికల సమయంలో హామీలన్ని సూపర్ సిక్స్ ద్వారా నెరవేర్చారన్నారు. రైతులు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సీఎం చంద్రబాబు ఎన్నో పథకాలు చేపట్టారన్నారు. స్త్రీ శక్తి పేరుతో రాష్ట్రంలోని అక్కాచెల్లెళ్లకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు.

## కౌతాళం సిఐగా బాధ్యతలు

**కౌతాళం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**



కౌతాళం మండలానికి నూతన సిఐగా ఎం.యుగంధర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆళ్లగడ్డలో విధులు నిర్వహించిన ఆయన బదిలీపై కౌతాళం మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా సిఐ యుగంధర్ మాట్లాడుతూ: మండలంలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేస్తామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. ప్రజలతో సమన్వయం చేసుకుంటూ న్యాయం, భద్రత కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# కర్నూలు మెడికల్ కాలేజీలో.. ర్యాగింగ్‌పై స్పష్టత

**: కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ**
**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**



కర్నూలు మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ జరుగుతుందన్న ప్రచారంపై అడిషనల్ డీఎంఈ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ స్పందించారు. ఈ నెల 17, 18 తేదీలలో ర్యాగింగ్ అంశంపై ఎన్ఎంసీకి ఫిర్యాదు జరిగినట్టు సమాచారం ఉన్నప్పటికీ, ఫస్ట్ ఇయర్ విద్యార్థుల నుంచి ఎటువంటి ప్రత్యక్ష ఫిర్యాదు అందలేదని ఆమె స్పష్టం చేశారు. మెయిల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు కూడా ఫస్ట్ ఇయర్ విద్యార్థులు పంపినవి కావని, ఈ విషయాన్ని పోలీసులు కూడా నిర్ధారించారని తెలిపారు. హాస్టల్ వ్యవస్థపై ఆమె మాట్లాడుతూ, ఫస్ట్ ఇయర్ మరియు సీనియర్ విద్యార్థులను వేర్వేరు భవనాలలో ఉంచుతున్నామని, రాత్రి 9 గంటల తర్వాత ఫస్ట్ ఇయర్ హాస్టల్‌లోకి ఇతరులకు ప్రవేశం ఉండదని వివరించారు. ర్యాగింగ్‌పై హాస్టల్ వార్డెన్ లేదా యాంటీ ర్యాగింగ్ కమిటీకి ఇప్పటివరకు ఎటువంటి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. ఈ ఘటన సీనియర్ విద్యార్థుల అంతర్గత అంశంగా ఉండే అవకాశం ఉందని, పోలీసుల పరిశీలనలో కూడా ఇదే విషయం బయటపడిందని చెప్పారు. విచారణ ఇంకా కొనసాగుతోందని, పూర్తయిన తర్వాత ఎవరైనా ర్యాగింగ్‌లో పాల్గొన్నట్లు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపాల్ హెచ్చరించారు. ర్యాగింగ్ విషయంలో ఎటువంటి మినహాయింపులు ఉండవని స్పష్టం చేశారు. విద్యార్థులు ఎటువంటి సమస్యలైనా నేరుగా తనను లేదా కమిటీ సభ్యులను సంప్రదించవచ్చని, వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# వన్యప్రాణులను వేటాడుతూ పట్టుబడిన ముగ్గురు నిందితులు

**– రేంజ్ అధికారి ముర్తుజా వలి**
**– రెండు నాటుతుపాకులు, రెండు కత్తులు, మందుగుండు సామాగ్రి స్వాధీనం**
**రుద్రవరం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**



రుద్రవరం అటవీరేంజ్ పరిధిలోని అహోబిలం నార్తుబీట్‌లో గల పెద్దశల ప్రాంతంలో వన్యప్రాణులను వేటాడుతూ ముగ్గురు నిందితులు పట్టుబడగా నిందితుల నుండి రెండు నాటు తుపాకులు, రెండు కత్తులు, మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు రేంజ్ అధికారి ముర్తుజా వలి సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు అహోబిలం నార్తుబీట్‌లోని పెద్దశల ప్రాంతంలో తమసిబ్బంది గస్తీ నిర్వహిస్తుండగా అహోబిలం గ్రామానికి చెందిన చెంచులు వన్య ప్రాణులను వేటాడడానికి సిద్ధంగా ఉన్న సమయంలో వారిని గుర్తించి వెంబడించి ముగ్గురు నిందితులను పట్టుకోవడం జరిగిందని మరో ఇద్దరు పరార్ అయినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి రెండు నాటు తుపాకులు, రెండు కత్తులు, మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పట్టుబడి నిందితుల్లో అహోబిలం గ్రామానికి ఇండ్ల సిసింద్రి మరో ఇద్దరు మైనర్లు ఉన్నారన్నారు. ముద్దాయిలపై అటవీచట్ట ప్రకారం కేసు నమోదుచేసి ఇద్దరు మైనర్‌లను జువేయినల్ జస్టిస్ కోర్టు కర్నూలు నందు హాజరుపరిచినట్లు సిసింద్రి అనే ముద్దాయిని ఆళ్లగడ్డ కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ ముద్దాయిని రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. అటవీప్రాంతంలో సంచరించే అటవీజంతువులకు హాని కలిగిస్తే అటవీచట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని రేంజ్ అధికారి ముర్తుజావలి తెలిపారు. ఈకార్యక్రమంలో అహోబిలం డిఆర్వో శ్రీనివాసరెడ్డి, ఎస్‌బివో నాగ వుశేనయ్య ,ప్రొటెక్షన్ వాచర్లు సంజీవ, మంత్రునాయక్, మహబూబ్, సుబాని, షేక్షావలి ఉన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



**– కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి**
**– విజయవంతమైన రక్తదానం, ఉచిత కంటి వైద్య శిబిరాలు**
**కోడుమూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అదే విధంగా జిల్లా తెలుగు యువత నేత దివగంత డి.రాజావర్ధన్‌రెడ్డి 4వ వర్ధంతి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. స్థానిక తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి టీడీపీ శ్రేణులు భారీగా తరలొచ్చారు. ముందుగా దివంగత యువనేత డి.రాజావర్ధన్‌రెడ్డి చిత్ర పటానికి ఎమ్మెల్యే దస్తగిరి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు జోహార్ రాజావర్ధన్‌రెడ్డి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అదే విధంగా కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినం సందర్భంగా పార్టీ శ్రేణుల మధ్య కేకేను కట్ చేశారు. ఈ వేడుకలను పురస్కరించుకొని ఇక్కడ నిర్వహించిన రక్తదాన శిబిరంతో పాటు ఉచిత కంటి వైద్యం, ఆరోగ్య శిబిరాలు విజయవంతమయ్యాయి. ఈ కార్యక్రమంలో కోడుమూరు టీడీపీ మండల కన్వీనర్ అనుగొండ రామక్రిష్టారెడ్డి, కోడుమూరు పట్టణ అధ్యక్షులు గంగాధర్ నాయుడు, స్థానిక టీడీపీ నాయకులు బి.గోపాల్ నాయుడు, జిల్లా మాల మహానాడు అధ్యక్షులు మునిస్వామి, కె.యి మల్లికార్జునగౌడ్, ఇ.రవీంద్రగౌడ్, బ్రిటీష్ రాముడు, గోరంట్ల మధు, శంకర్‌రెడ్డి, మోడల్ స్కూల్ చైర్మన్ మధు, క్రిష్ణాపురం పురుషోత్తమ్‌రెడ్డి, ముడుములగుర్తి విష్ణువర్ధన్‌రెడ్డి, ఎల్లప్పనాయుడు, డీలర్ క్రిష్ణ, ప్యాలకుర్తి వెంకటేశ్వర్లు, అమడగుంట్ల శంకర్‌రెడ్డి, కెంచుగుండు నాగేష్, వికలాంగుల సంఘం సభ్యులు సురేష్, రాజశేఖర్, రుబీనా, క్రిష్ణవేణి, అరుణ, శేషన్న, మహబుబ్ భాష, నాగలక్ష్మీ, ఈశ్వరన్న, ఎద్దుల క్రెన్న, గిడ్డయ్య, డీలర్ల సంఘం సభ్యులు శివరాముడు, శేఖర్, పురుషోత్తమ్ నాయుడు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# మద్యం దుకాణాలు, బార్లపై విస్తృత తనిఖీలు

**– సురక్ష యాప్ తప్పనిసరి**
**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**



ప్రొహిబిషన్ ఎక్సైజ్ కమిషనర్ విజయవాడ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వారి ఉత్తర్వుల మేరకు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ మరియు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి, కర్నూలు వారి ఆదేశాల ప్రకారం, ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అన్ని మద్యం దుకాణాలు మరియు బార్లపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించ బడుతున్నాయి. ప్రతి మద్యం బాటిల్‌ను "సురక్ష యాప్" ద్వారా స్కాన్ చేసిన తర్వాత మాత్రమే వినియోగదారులకు అందించాల్సి ఉంటుంది. బాటిల్ నిజస్వరూపం మరియు నాణ్యతను యాప్ ద్వారా ధృవీకరించడం జరుగుతుంది. అదేవిధంగా ప్రతి దుకాణం మరియు బార్ నుండి మద్యం శాంపిళ్లు సేకరించి సంబంధిత కెమికల్ ల్యాబ్‌కు పంపించి, కల్తీ లేదా నాణ్యత లోపాలపై పరీక్షలు నిర్వహించ బడుతున్నాయి. కావున అన్ని మద్యం దుకాణదారులు తప్పనిసరిగా సురక్ష యాప్ వినియోగించి నాణ్యమైన మద్యం మాత్రమే వినియోగదారులకు అందించాలి. అలాగే దుకాణాల సమయపాలన, పరిశుభ్రత మరియు ఇతర నిబంధనల అమలును కూడా క్రమం తప్పకుండా పరిశీలించబడుతుంది

## మహిళా బిల్లుపై బిజెపి మాయాజాలం

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గార్ల పాటి మద్దిలేటి**



**డోన్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**
కేంద్రంలో బిజెపి మహిళ ల పై మాయాజాలం చేస్తుందని నంద్యాల జిల్లా డి సీసీ అధ్యక్షులు డా. గార్లపాటి మద్దిలేటి విమర్శించారు సోమవారం పట్టణంలోని కార్యాలయం లో మాట్లాడుతూ మహిళా బిల్లు పేరుతో బిజెపి నేతలు దేశ ప్రజలు ను తప్పు దోవ పట్టించే ప్రమాద కర రాజకీయ ఆట ఆడుతుందని మండిపడ్డారు 2023 లో ఆమోదం పొందిన చట్టాని అమలు చేయకుండా ఉద్దేశపూర్వకంగానే కాలియా పని చేస్తున్నారని విమర్శించారు మహిళలపై చిత్తశుద్ధి ఉంటే మహిళ బిల్లును వెంటనే అమలు చేయండి అని కేంద్ర ప్రభుత్వం సవాలు విసిరారు కాంగ్రెస్ పార్టీ నిద్ర పక్షాలపై నిందలు మోపడం తప్ప ఏం లేదని విమర్శించారు మహిళల ప్రాతినిధ్యం పెంచడంలో బిజెపి విఫలమైంది అన్నారు కాంగ్రెస్ పార్టీ మాత్రం దేశంలో మహిళల అభివృద్ధికి నిరంతరం కట్టుబడి పనిచేసిన పార్టీగా నిలిచిందని పేర్కొన్నారు అదేవిధంగా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే డిలిమిటేషన్ ప్రయత్నాలను ప్రజలు గట్టిగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జనార్ధన్ జిల్లా సహకార దర్శి మధుసూదన్ రెడ్డి డోన్ మండల అధ్యక్షులు పటాన్ హుస్సేన్ పట్టణ అధ్యక్షులు శేఖర్ ప్యాపిలి మండల అధ్యక్షులు ఎస్ మహేందర్ నాయుడు సీనియర్ నాయకులు గిడ్డయ్య పిరా నాయుడు మధు పాల్గొన్నారు

## ప్రజాభిప్రాయ సర్వేలో మూడవ సారి ఉరుకుంద దేవస్థానం అగ్రస్థానం

**కౌతాళం, ఏప్రిల్ 20, ప్రభాత వార్త:**



ఉరుకుం దఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన ప్రజాభిప్రాయ సర్వేలో ఉరుకుంద నెం.1. స్థానం శ్రీ లక్ష్మీనరసింహ ఈరన్న స్వామి దేవస్థానం విశిష్ట స్థానం సాధించింది. భక్తులకు అందిస్తున్న సేవలపై దర్శనం, ప్రసాదం, మౌలిక వసతులు, పారిశుద్ధం వంటి అంశాలపై నిర్వహించిన ఈ సర్వేలో ఏప్రిల్ 2026 నెలకు సంబంధించి డిప్యూటీ కమిషనర్ స్థాయి దేవాలయాల విభాగంలో ఈ దేవస్థానం మొదటి స్థానంలో నిలిచింది. ఇదే దేవస్థానం వరుసగా మూడోసారి మొదటి స్థానాన్ని దక్కించుకోవడం విశేషం. భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు దేవస్థానం సిబ్బంది కృషి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ కె. వాణి సిబ్బంది పనితీరును అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా భక్తులకు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి కొనసాగుతుందని తెలిపారు.

## ఆస్పరి సి.ఐ.గా శ్రీనివాస్ నాయక్

**ఆస్పరి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**



ఆస్పరి పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా కె.శ్రీనివాస్ నాయక్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. వి.ఆర్‌లో విధులు నిర్వహిస్తున్న ఈయన బదిలిపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న సిఐ గంగాధర్ విఆర్ కు బదిలి అయ్యారు. భాధ్యతలు చేపట్టిన సి.ఐ. మాట్లాడుతు గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు శాంతిభద్రతలకు సహకరించాలన్నారు. ఎదైన సమస్య ఉంటే ఏ సమయంలోనైన పోలీసుల దృష్టికి తెస్తె చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## మద్యం దుకాణాలను తనిఖీ చేసిన అసిస్టెంట్ కమీషనర్

**నందికొట్కూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**
పట్టణంలోని మద్యం దుకాణాలను కర్నూలు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమీషనర్ హనుమంతరావు సోమవారం ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు మద్యం దుకాణాల నిర్వాహకులు తప్పని సరిగా సమయపాలన పాటించాలని రాత్రి 10 గంటలకు మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు రాత్రి 12 గంటలకు మూసి వేయాలని నిభందనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే స్థానిక ఎక్సైజ్ శాఖ అధికారులు పర్యవేక్షణపై ఆరా తీశారు. మద్యం అధిక ధరలకు అమ్మినా, ఇతర ప్రాంతాల నుండి తెచ్చి అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీలలో స్థానిక ఎక్సైజ్ శాఖ అదికారులు పాల్గొన్నారు.

